ఉద్యోగాల భర్తీలో దేశానికే తెలంగాణ ఆదర్శం

● కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ ప్రధాన కార్యదర్శి మన్నె మహేష్‌యాదవ్



బర్కత్‌పుర, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగాల భర్తీలో, నిరుద్యోగ సమస్య పరిష్కారంలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ ప్రధాన కార్యదర్శి మన్నె మహేష్‌యాదవ్ అన్నారు. ఉద్యోగాల భర్తీతో ఎన్నో పేద కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులు, ఉపాధ్యాయులను పట్టించుకోలేదని ఆరోపించారు. 15 ఏళ్ల తర్వాత ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిన ఘనత రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కిందన్నారు. కులగణన, ఆరు గ్యారంటీలు, ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతపై ప్రభుత్వం మార్గదర్శకంగా ముందుకు సాగుతుంటే బీజేపీ, బీఆర్ఎస్‌లు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. హైడ్రాను పటిష్ఠంగా అమలు చేయడంతో పాటు మూసీ బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదు కుంటుందన్నారు. రాష్ట్రం పాడి పంటలతో విరాజిల్లాలని, ప్రతి ఒక్కరూ అమ్మవారిని మొక్కుకుని దసరా వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు

●తెలంగాణ అడ్వకేట్ జేఏసీ చైర్మన్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న పులిగారి గోవర్ధన్ రెడ్డి తదితరులు

కవాడిగూడ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా గొప్ప మానవతావాది అని, ఆయన మరణం దేశానికి తీరని లోటని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ చైర్మన్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం కవాడిగూడలో విలేకరుల తో మాట్లాడారు. రతన్ టాటా ఉప్పు నుంచి మొదలుకుని ఉక్కు వరకు విలువలు పాటిస్తూ వ్యాపారం చేస్తూ ప్రపంచ పారిశ్రామికవేత్తలకు ఆదర్శంగా నిలిచారన్నారు. దేశంలో ఏ విపత్తు వచ్చినా ఆదుకొనేందుకు ముందు వరుసలో ఉండేవారని అన్నారు.

రతన్ టాటా సేవలు చిరస్మరణీయం

నల్లకుంట, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ పారిశ్రామిక వేత్త, మానవతావాది రతన్ టాటా సమాజానికి అందించిన సేవలు మరువలేనివని, ఆయన మరణం పారిశ్రామిక రంగానికి తీరని లోటని పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. గురువారం నల్లకుంట డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రతన్ టాటాకు శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. టీపీసీసీ కార్యదర్శి ఎస్.అజయ్‌కుమార్, టీపీసీసీ ఓబీసీ విభాగం వైస్ చైర్మన్ కట్టెల సుభాష్, టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ జే.బీ.శ్యామ్‌రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.హరినాథ్‌రెడ్డి తదితరులు రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిరెడ్డి విజితారెడ్డి, భూదాన్ సాగర్‌రెడ్డి, కాలేరు శ్రీనివాస్‌రావు, సీ.హెచ్.మురళీకృష్ణ, శరత్ ముదిరాజ్, మధుసూదన్‌రెడ్డి, హరినాథ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

దేశానికి తీరని లోటు...

బర్కత్‌పుర, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : రతన్ నావల్ టాటా మృతి దేశానికి తీరని లోటు అని తెలంగాణ సిటీజెన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ అన్నారు. గురువారం బర్కత్‌పురలోని సంస్థ కార్యాలయంలో రతన్ టాటాకు నివాళులర్పించి మాట్లాడారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయించండి



కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

రాంనగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయించాలని కోరుతూ కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డికి గురువారం తెలంగాణ ప్రైవేట్, డిగ్రీ కాలేజేస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ భోజ సూర్యనారాయణ, కార్యదర్శి రామకృష్ణ, ఇంజనీరింగ్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్‌రావులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ రంగయ్య, సుభాష్‌రెడ్డి, భాస్కర్‌రావు, నరేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ డాక్టర్ మల్లు రవికి సత్కారం



తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం కన్వీనర్‌గా ఎన్నికైన డాక్టర్ మల్లు రవిని గురువారం కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఎన్.భూపేష్‌కుమార్, టి.రాజ్‌కుమార్.

(రాంనగర్- ఆంధ్రజ్యోతి)

పేదలకు అన్నం పెట్టడం ఎంతో మంచి కార్యం

చిక్కడపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): పేదలకు అన్నం పెట్టడం ఎంతో మంచి కార్యమని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ ఎన్ ఎస్ మూర్తి అన్నారు. లయన్స్ క్లబ్‌సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం అశోక్‌నగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని వైష్ణవి సేవా సమితి మండపంవద్ద ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్ జీకే రమణ, ఎస్‌టి అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ కార్యదర్శి కుమారుడిపై వేధింపులు అడ్డుకోవాలని వినతి

చిక్కడపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): గోల్కొండ క్రాస్‌రోడ్‌లోని హెబ్రోన్ చర్చి మాజీ ప్రధాన కార్యదర్శి రాగి వీరాచారి కుమారుడిని చిక్కడపల్లి పోలీసులు వేధిస్తున్నారని, ఈ వేధింపులను అడ్డుకోవాలని కోరుతూ హెచ్‌ఆర్‌సీలో వినతి పత్రం అందజేసినట్లు భారత క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షుడు భాస్కర్ ములకల తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన చిక్కడపల్లిలో విలేకరులతో మాట్లాడారు. గత ఆగస్టు 31న హెబ్రోన్ చర్చిలో జరిగిన గొడవపై కేసు నమోదు చేసిన పోలీసులు రాగి వీరాచారి కొడుకును పీఎస్‌కు తీసుకెళ్లి ప్రశ్నించాల్సి అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. మానవహక్కుల కమిషన్ జోక్యం చేసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశానన్నారు.



పురస్కారగ్రహీతలతో కేవీ రమణాచారి

నాట్యగురువులు, రంగస్థల వ్యాఖ్యాతలకు పురస్కారాలు ప్రదానం

చిక్కడపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి త్యాగరాయగానసభలో నాట్యగురువులు, రంగస్థల వ్యాఖ్యాతల పురస్కారాల ప్రదాన సభ ఘనంగా జరిగింది. నాట్యగురువులు రేణుకాప్రభాకర్, టీవీ శిరీష, క్రాంతినారాయణ్, అర్చనాగుత్తి, శేషభట్టార్ రజిత ఆచార్య, రంగస్థల వ్యాఖ్యాతలు శ్రీలత, రమణాచారి, సుధామయి, మోహనకృష్ణ, నీరజ అనకాపల్లిలకు విశ్రాంత ఐఏఎస్ అధికారి డా. కేవీ రమణాచారి చేతుల మీదుగా పురస్కారాలను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో చింతలపూడి త్రినాథరావు, వెంకట్రావు, నిర్మలా ప్రభాకర్, సుధీర్, సుమలత, విశ్వైక తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

చిక్కడపల్లి, అక్టోబర్ 10 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన చిక్కడపల్లి పీఎస్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సాయంత్రం చిక్కడపల్లి మెట్రోస్టేషన్ పిల్లర్‌వద్ద 55 సంవత్సరాల వ్యక్తి అచేతనంగా పడి ఉన్నాడని స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. 108 సిబ్బంది అతడిని పరీక్షించి అప్పటికే చనిపోయినట్టు నిర్ధారించారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీలో భద్రపర్చామని, అతడిని ఎవరైనా గుర్తిస్తే పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ కోరారు.

దుర్గాదేవీ నమోస్తుతే

ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల పరిధిలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. ఆలయాలు,మండపాల్లోని అమ్మవారిని గురువారం దుర్గాదేవిగా అలంకరించి పూజలు చేశారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

-ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ల బృందం



సుందరయ్యపార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.వివేక్, వెంకటస్వామి తదితరులు



జైస్వాల్ గార్డెన్ కాలనీలోని మైసమ్మ ఆలయంలో దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



ముషీరాబాద్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జమాల్‌పురి నందు ఆధ్వర్యంలో మాతాజాగరణ్ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు ముఠా జైసింహ, ఎమ్మెల్సీ శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ నాయకుడు ఎం.అరవింద్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ సుప్రియా నవీన్ గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా నేత పూసరాజు తదితరులు పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు.



రాంనగర్‌లో చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న బీజేపీ అడిక్‌మెట్ డివిజన్ మాజీ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్; రాష్ట్ర నాయకులు ఆర్.శేషసాయి, నిర్వాహకులు ధీరజ్, సాయి, రాహుల్ తదితరులు



చిక్కడపల్లిలో నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ మండపంలో అమ్మవారికి పూజలు చేసిన ట్విన్ సిటీస్ జూవెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కందూరి కృష్ణ , నిర్వాహకులు బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు



లలితానగర్‌లోని శ్రీసిద్ధి భవానీ మల్లికార్జునస్వామి ఆలయంలో జరిగిన దేవీ ఉత్సవంలో పాల్గొన్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, టీపీసీసీ కార్యదర్శి జీఎస్ కేశవ్, కాంగ్రెస్ నాయకులు జి.నాగేంద్రప్రసాద్, అంజయ్య, మధు తదితరులు



నింబోలిఅడ్డలో జరిగిన మాతా జాగరణ్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్ తదితరులు



పటేల్‌నగర్‌లో అమ్మవారికి పూజలు చేసిన కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు



బాపూనగర్‌లో అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తొలుపునూరి కృష్ణగౌడ్, శ్రీమంత్‌గిరి తదితరులు



న్యూపటేల్‌నగర్ బూజిలీ మహాకాళి ఆలయం వద్ద పూజలు చేస్తున్న భక్తులతో అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ తదితరులు



భోలక్‌పూర్ రంగానగర్‌లో దుర్గామాతకు పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ముఠాగోపాల్, వై.శ్రీనివాస్‌రావు తదితరులు



ఎంపీహెచ్ కాలనీలో అమ్మవారికి పూజలు చేస్తున్న అంబర్‌పేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు దాసోజు నాగభూషణంచారి తదితరులు



ప్రేమ్‌నగర్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న కాచిగూడ ఏసీపీ రఘు, అంబర్‌పేట సీఐ అశోక్ తదితరులు



గంగపుత్రకాలనీలో దుర్గామాతకు పూజలు చేసిన ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్, బీఆర్ఎస్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్, కాంగ్రెస్ నాయకుడు జి. గోవింద్



న్యూ అచ్చయ్యనగర్‌లో దుర్గామాతకు పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అరవింద్ కుమార్ యాదవ్, మురళీమోహన్ తదితరులు



భోలక్‌పూర్‌లో దుర్గామాతకు పూజలు నిర్వహించిన ముషీరాబాద్ సీఐ రాంబాబు, శివముదిరాజ్ తదితరులు



దోమలగూడ అడ్వకేట్ కాలనీలోని బాలా త్రిపుర సుందరీ దేవి ఆలయంలో చండీహోమంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ మాజీ కార్పొరేటర్ టి.రవీందర్ తదితరులు



గోల్నాక లక్ష్మీనగర్‌లోని నల్లపోచమ్మ ఆలయంలో నిర్వహించిన కన్యపూజ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు



కనకాల కట్టమైసమ్మ ఆలయంలో పూజలు చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, ముఠాజైసింహ, ఈఓ సాంబశివరావు, ఆలయ చైర్మన్ గోల్కొండ గౌతమ్‌కుమార్ పటేల్ తదితరులు



గాంధీనగర్ డివిజన్ సబర్మతీనగర్ బస్తీలో యూత్ అసోసియేషన్ మండపంలో అమ్మవారికి పూజలు నిర్వహించిన బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న బీజేపీ నేతలు ఉమేష్, యాదగిరి, నర్సింగ్‌రావు, లక్ష్మయ్య, అరుణ్, యాదిగిరి



ముషీరాబాద్‌లో దుర్గామాతకు పూజలు చేసిన ముఠా జైసింహ తదితరులు



బాపూజీనగర్‌లో దుర్గామాత పూజలో పాల్గొన్న కాంగ్రెస్ యువజన కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్, ముషీరాబాద్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండం శ్రీనివాస్ యాదవ్ తదితరులు



గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్‌లో జవహర్‌నగర్ యంగ్‌మెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాతాజాగరణ్ కార్యక్రమం జరిగింది. ఏసీపీ రమేష్‌కుమార్ పాల్గొని పూజలు చేశారు. మాజీ కార్పొరేటర్ అరుణాజయేందర్‌బాబు, కాంగ్రెస్ నేత జయేందర్‌బాబు, శిశుకుమార్‌లు ఏసీపీని సన్మానించారు

బతుకమ్మకుంట స్థలం ముమ్మాటికీ సీలింగ్ భూమే: వీహెచ్



విలేకరుల సమావేశంలో బతుకమ్మకుంట జీహెచ్ఎంసీ లేఅవుట్‌ను చూపిస్తున్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు

రాంనగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజకవర్గం బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని సర్వే నెంబర్ 563/1 లోని 6.23 ఎకరాల బతుకమ్మకుంట స్థలం ముమ్మాటికీ ప్రభుత్వ సీలింగ్ భూమేనని మాజీ ఎంపీ వి.హనుమంతరావు (వీహెచ్) అన్నారు. బీఆర్ఎస్ నేత ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆ స్థలాన్ని కొనుగోలు చేసినట్లు తప్పుడు పత్రాలు సృష్టించి అధికారులను, న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తూ కాజేసేందుకు యత్నిస్తున్నాడని ఆరోపించారు. ఆ స్థలానికి సంబంధించి రిజిస్ట్రేషన్ అయినట్లు పేపర్లు ఉంటే ఎడ్ల సుధాకర్‌రెడ్డి బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆ స్థలాన్ని కాపాడాలని తాను పోరాడు తుంటే తనపై పరువు నష్టం దావా వేస్తానని సుధాకర్‌రెడ్డి ప్రకటించారని, ఆయన వేసే పరువు నష్టం దావాను న్యాయపరంగా ఎదుర్కొవడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. గురువారం బాగ్ అంబర్‌పేటలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీహెచ్ మాట్లాడారు. బతుకమ్మకుంటలో గత 40 ఏళ్ల క్రితం దసరా పండగ సందర్భంగా స్థానిక మహిళలు బతుకమ్మ ఆడి, బతుకమ్మలను అక్కడి చెరువులో నిమజ్జనం చేసిన చరిత్ర ఉందన్నారు. తాను చిన్న వయసులో తన స్నేహితులతో కలిసి ఆ చెరువులో ఈత కొట్టామని గుర్తు చేశారు. ఈ చెరువు స్థలం నవాబుదని 1989లో వచ్చిన ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం 6.23 ఎకరాల స్థలాన్ని యజమాని మిగులు భూమిగా ప్రభుత్వానికి అప్పగించారని తెలిపారు. జీహెచ్ఎంసీ లే అవుట్ ప్రకారం కూడా బతుకమ్మ కుంట ప్రభుత్వ సీలింగ్ భూమే అని అన్నారు. దానిని ఎలాగైనా ఆక్రమించు కోవాలనే కుట్రతో ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆ యజమానికి 4 లక్షల డబ్బులు ఇచ్చి కొనుగోలు పత్రం రాయించుకున్నారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని పెద్దల అండ దండలతో ఈ విలువైన స్థలం కబ్జా చేయడానికి ప్రయత్నించగా తాను అడ్డుకుని రక్షిస్తున్నానని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి చెరువుల పరిరక్షణకు ఏర్పాటు చేసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి బతుకమ్మ కుంటను పరిరక్షించాలని తాను ఫిర్యాదు చేశానన్నారు. దీనికి సంబంధించి హైడ్రా పాత గూగుల్ మ్యాప్‌ను పరిశీలించి ఈ స్థలాన్ని కాపాడేందుకు ప్రయత్ని స్తుందన్నారు. సమావేశంలో కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పుల్లా నారాయణస్వామి, పి.జ్ఞానేశ్వర్ గౌడ్, దిడ్డి రాంబాబు, పులి జగన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార సాధన జేఏసీని ప్రకటిస్తున్న డాక్టర్ విశారదన్ మహారాజ్, రాఘవేంద్ర ముదిరాజ్ తదితరులు

తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార సాధన జేఏసీ ఆవిర్భావం

రాంనగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార సాధన జేఏసీ ఆవిర్భవించింది. గురువారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో డాక్టర్ విశారదన్ మహారాజ్, రాఘవేంద్ర ముదిరాజ్‌లు ప్రకటించి మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అగ్రవర్ణాలకు పాలైందన్నారు. రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే ఈ వర్గాలకు రాజ్యాధికారంలోకి రావాలనే లక్ష్యంతో ఈ జేఏసీ ఏర్పాటు చేశామన్నారు. ఈ వేదిక ద్వారా తెలంగాణలో ఈ వర్గాలకు రాజ్యాధికారం కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు త్వరలో జేఏసీ విధి విధానాలు ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు లక్ష్మణ్, శ్రీహరి ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్, శివగౌడ్, వినోద్‌యాదవ్, హరీష్‌గౌడ్, అబ్దుల్ రహీమాన్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో కోలాటం ఆడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ తదితరులు

రాంనగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో గురువారం రాత్రి సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బతుకమ్మ ఆడి సందడి చేశారు. బతుకమ్మ పండగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. డా.కె.లక్ష్మణ్ మాట్లాడుతూ పూలను ఉపయోగించే సంస్కృతి భారతీయులకు ఉందన్నారు. రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి, బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భరత్‌గౌడ్, నాయకులు కలకొట అరుణ్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అడిక్‌మెట్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న మహిళలు

అడిక్‌మెట్‌లో అఖిలపక్షం ఆధ్వర్యంలో...

అడిక్‌మెట్ డివిజన్‌లోని రాంనగర్ బ్రిడ్జి సమీపంలోని బతుకమ్మ చౌక్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం రాత్రి ఘనంగా జరిగాయి. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి బతుకమ్మ ఆడి సందడి చేశారు. కార్యక్రమంలో ఎంపీలు డాక్టర్ కె.లక్ష్మణ్, ఎం.అనిల్‌కుమార్ యాదవ్; ఎమ్మెల్యే ముఠా గోపాల్‌లు పాల్గొని బతుకమ్మ ఆడారు. మహిళలకు లక్కీ డ్రా కూపన్‌లను పంపిణీ చేశారు. అఖిలపక్షం నాయకులు కె.మాధవ్, నేత శ్రీనివాస్, బల్ల శ్రీనివాస్‌రెడ్డి, ఆర్.నరేష్, సాయికృష్ణయాదవ్, విజయ్ యాదవ్, చిట్టి, సయ్యద్ ఆస్లాం పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



యూవేరా అపార్ట్‌మెంట్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

యూవేరా అపార్ట్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ..

చంద్రపురి కాలనీలోని యూవేరా హైట్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. అపార్ట్‌మెంట్‌లోని మహిళలు, యువతులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆడి పాడి సందడి చేశారు. బతుకమ్మ పండగ ప్రసాదవితరణ చేశారు.



ముషీరాబాద్ వాలీబాల్ గ్రౌండ్‌లో సంబరాలలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు శివముదిరాజ్ తదితరులు

ముషీరాబాద్‌లో వాలీబాల్ గ్రౌండ్‌లో...

ముషీరాబాద్, అక్టోబర్ 10 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ డివిజన్ వాలీబాల్ గ్రౌండ్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డి.శివముదిరాజ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు గురువారం జరిగాయి. మహిళలు ఉత్సాహంగా పాటలు పాడుతూ.. ఆటలు ఆడుతూ వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ యువజన కమిటీ నగర నాయకుడు ముఠా జైసింహ, ఎంపీఅనిల్ కుమార్‌యాదవ్, కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువజన కమిటీ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్ హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జెనిగె శ్రీనివాస్ యాదవ్, నాయకులు బాలరాజు యాదవ్,సదా, దినేష్, రామకృష్ణ పాల్గొన్నారు.



అశోక్‌నగర్ స్ట్రీట్‌నెంబర్ 4లో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, పద్మాసూర్యప్రకాష్ తదితరులు



గాంధీనగర్‌లో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న బీఆర్ఎస్ నాయకులు ముఠా జైసింహ, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, ముదారపు రాకేష్‌కుమార్ తదితరులు



కాచిగూడలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ కన్నె ఉమాదేవి తదితరులు